# తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ : హైదరాబాద్

## ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ vide నోటిఫికేషన్ నెంబర్. 48/2017

### సర్టిఫికేట్ ధృవీకరణ పత్రాలను ఆన్‌లైన్‌లో టిఎస్‌పిఎస్‌సి పోర్టల్ ద్వారా అప్‌లోడ్ చేసే విధానం

ముఖ్యమైన గమనిక :- అభ్యర్థులు అన్ని సంబంధిత ఒరిజినల్ పత్రాలను ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేసేముందు, ఈ ఒరిజినల్ పత్రాలను స్కాన్ చేసి, అన్ని పత్రాలను సిస్టమ్ / డెస్క్‌టాప్ ద్వారా మాత్రమే అప్‌లోడ్ చేయాలి. మొబైల్ ఫోన్ ద్వారా అప్‌లోడ్ చేయవద్దని అభ్యర్థులకు ఖచ్చితంగా మనవిచేస్తున్నాము.

1) ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ సర్టిఫికేట్ వెరిఫికేషన్ మెటీరియల్ టిఎస్‌పిఎస్‌సి వెబ్ సైట్ (www.tspsc.gov.in) నుంచి డౌన్ లోడ్ చేసుకోగలరు.

2) చెక్ లిస్ట్ (1 సెట్) ఒరిజినల్ తో ఫొటోగ్రాఫ్ జతపరిచి పూరించండి మరియు అటెస్టేషన్ ఫారం (1 సెట్) ఒరిజినల్ తో ఫోటో గ్రాఫ్స్ జతపరిచి పూరించి గెజిటెడ్ ఆఫీసర్ చేత సంతకం చేయించండి.

3) ఆన్‌లైన్‌లో పత్రాలను అప్‌లోడ్ చేయడానికి అభ్యర్థులు దిగువ అవసరమైన అన్ని ఒరిజినల్ పత్రాలను స్కాన్ చేసి కంప్యూటర్‌లో సేవ్ చేసుకోవలెను.

(I) అటెస్టేషన్ ఫారం (1 సెట్)

(II) చెక్ లిస్ట్ (1 సెట్)

(III) హాల్ టికెట్

(IV) జనన ధృవీకరణ పత్రం (ఎస్.ఎస్.సి మెమో)

(V) అన్-ఎంప్లాయీ(నిరుద్యోగ) డిక్లరేషన్ పత్రము

(VI) పాఠశాల(స్కూల్) అధ్యయన ధృవపత్రాలు 4 నుండి 10 వ తరగతి / నివాసం / స్థానికత సర్టిఫికేట్ ఒక వేల ప్రైవేట్ స్టడీ ఐతే

(VII) ఇంటర్మీడియట్ మార్క్స్ మెమో

(VIII) కులధ్రువీకరణ పత్రము (అనగా BC / SC / ST)

(IX) నాన్ – క్రీమీ లేయర్ సర్టిఫికేట్ (అనగా BC అభ్యర్థులకు)

(X) ఐ విజన్ సర్టిఫికేట్ (ప్రభుత్వ నేత్ర వైద్యుడి చె ధృవీకరించబడాలి, సివిల్ అసిస్టెంట్ సర్జన్ ర్యాంకు కంటే తక్కువ ఉండకూడదు)

(XI) వైకల్యం సర్టిఫికేట్ (అనగా సదారెం సర్టిఫికేట్)

(XII) తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల విషయంలో వయో సడలింపు రుజువు (సంబంధిత విభాగం నుండి రెగ్యులర్ సర్వీస్ సర్టిఫికెట్లు, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం / ఎన్‌సిసి ఇన్‌స్ట్రక్టర్ సర్టిఫికేట్ / రీట్రెంచేడ్ సెన్సస్ సర్వీస్ సర్టిఫికేట్ / మాజీ సైనికుల సర్టిఫికేట్ ఏదైనా ఉంటే.

(XIII) ఇన్-సర్వీస్ అభ్యర్థుల కోసం యజమాని నుండి NOC / నిరభ్యంతర ధృవీకరణ పత్రము

(XIV) ఏజెన్సీ సర్టిఫికేట్ (ఎస్టీ అభ్యర్థులు ఏజెన్సీ ప్రాంతానికి చెందినవారు)

(XV) ఎన్‌సిసి సర్టిఫికేట్

(XVI) వెబ్ ఎంపిక పత్రం

(XVII) నోటిఫికేషన్ ను అనుసరించి ఏదైనా ఇతర సంబంధిత పత్రం.

4) ఇప్పుడు కమిషన్ వెబ్‌సైట్‌ను (www.tspsc.gov.in) సందర్శించండి మరియు What's New లో సర్టిఫికెట్ ధృవీకరణ అప్‌లోడ్ లింక్ కోసం తనిఖీ చేసి, ఈ లింక్‌పై క్లిక్ చేయండి :- http://tspsccertiverificationuploads.tspsc.gov.in/certiUpload.tspsc

5) లింక్ యాక్సెస్ చేసిన తర్వాత అభ్యర్థి సరైన నోటిఫికేషన్ పేరును ఎంచుకుని, టిఎస్‌పిఎస్‌సి ఐడి (లేదా) హాల్ టికెట్ నంబర్ మరియు పుట్టిన తేదీ వివరాలను నమోదు చేసి, Get OTP బటన్ పై క్లిక్ చేయండి.

6) OTP రిజిస్టర్డ్ మొబైల్ నంబర్ మరియు ఇ-మెయిల్ ID కి పంపబడుతుంది మరియు అభ్యర్థి OTP ఎంటర్ చేసి Login పై క్లిక్ చేయాలి.

7) విజయవంతంగా లాగిన్ అయిన తరువాత అభ్యర్థికి సర్టిఫికేట్ ధృవీకరణ ఫారం కనబడుతుంది.

8) ఫారమ్ ఎగువన చూపించే ప్రాథమిక వివరాలను అభ్యర్థి మొదట ధృవీకరించాలి మరియు అన్ని ప్రాథమిక వివరాలు సరిగ్గా ఉంటే "Yes" ఆప్షన్ సెలెక్ట్ చేయండి మరియు ఏవైనా వివరాలు తప్పు అయితే "No" ఆప్షన్ సెలెక్ట్ చేయండి.

9) ఒకవేళ "No" ఆప్షన్ సెలెక్ట్ చేస్తే, డిక్లరేషన్ ఫారం చూపబడుతుంది మరియు అభ్యర్థి డిక్లరేషన్ ఫారమ్‌ను డౌన్‌లోడ్ చేసి, సరైన వివరాలను నింపి, పత్రాన్ని స్కాన్ చేసి, Choose File బటన్‌పై క్లిక్ చేయడం ద్వారా పత్రాన్ని అప్‌లోడ్ చేయాలి.

10) ప్రాథమిక వివరాలను తనిఖీ చేసిన తరువాత, అభ్యర్థి "Choose File" బటన్‌పై క్లిక్ చేయడం ద్వారా సంబంధిత ఒరిజినల్ స్కాన్ చేసిన పత్రాలను అప్‌లోడ్ చేయాలి. సర్టిఫికేట్ వెరిఫికేషన్ అప్‌లోడ్ పోర్టల్ ఫారమ్‌లోకి లాగిన్ అయిన తర్వాత కూడా అటెస్టేషన్ ఫారం, చెక్ లిస్ట్ మరియు డిక్లరేషన్‌ను ఆన్-ఎంప్లాయిమెంట్ ఫారం డౌన్‌లోడ్ చేసుకోవడానికి టిఎస్‌పిఎస్‌సి అవకాశం కలిపించింది.

11) స్కూల్ స్టడీ సర్టిఫికేట్ కోసం (4 నుండి 10 వ తరగతి వరకు) గురించి :- అభ్యర్థికి బహుళ బోనఫైడ్ సర్టిఫికెట్లు ఉంటే, అభ్యర్థి అన్ని బహుళ బోనఫైడ్ ధృవపత్రాలను స్కాన్ చేసి మరియు అన్ని ధృవపత్రాలకు ఒకే PDF ఫైల్‌ను రూపొందించి, సంబంధిత ఫీల్డ్‌లో ఫైల్‌ను అప్‌లోడ్ చేయవచ్చు (లేదా) అభ్యర్థికి 3 బోనాఫైడ్‌లు 4 నుండి 10 వ తరగతి వరకు ఉంటే, అభ్యర్థి 2 సార్లు Add బటన్ పై క్లిక్ చేయవచ్చు, తద్వారా సర్టిఫికెట్‌ను అప్‌లోడ్ చేయడానికి అదనపు ఫీల్డ్‌లు కనిపిస్తాయి.

12) మరే ఇతర కాటేగిరీ అయినా, అభ్యర్థికి బహుళ ధృవపత్రాలు ఉంటే, అభ్యర్థి అన్ని బహుళ ధృవపత్రాలను స్కాన్ చేసి, అన్ని ధృవపత్రాలకు ఒకే PDF ఫైల్‌ను రూపొందించి, సంబంధిత ఫీల్డ్‌లో ఫైల్‌ను అప్‌లోడ్ చేయాలి.

13) కమ్యూనిటీ సర్టిఫికేట్, ఐ విజన్ సర్టిఫికేట్ మరియు సదారెం సర్టిఫికెట్ల యొక్క సర్టిఫికేట్ నంబర్ ను సంబంధిత బాక్స్ లొ నమోదు చేయండి.

14) అభ్యర్థికి నాన్ – క్రీమీ లేయర్ సర్టిఫికేట్ లేకపోతే తనను ఈ సర్టిఫికేట్ లేని కారణంగా సాధారణ అభ్యర్థిగా పరిగనించమని కోరుతూ తెలియచేయాలి. ఈ నియమం స్కూల్ స్టడీ సర్టిఫికెట్లు / కమ్యూనిటీ సర్టిఫికేట్ / నాన్ – క్రీమీ లేయర్ / సదెరామ్ / ఎస్టీ ఏజెన్సీ సర్టిఫికెట్లకు కూడా వర్తిస్తుంది.

15) అవసరమైన అన్ని పత్రాలను అప్‌లోడ్ చేసిన తరువాత submit బటన్ పై క్లిక్ చేయండి.

16) Submit బటన్ పై క్లిక్ చేసినతరువాత పేజ ని "రిఫ్రెష్" చేయకుండ క్రింద చూపిన విధముగా స్క్రీన్ మీద "CERTIFICATES UPLOADED SUCCESFULLY" అని మెసేజ్ వచేవరకు ఆగాలి.




17) అభ్యర్థులందరూ Acknowledgement Copy డౌన్‌లోడ్ చేసుకొని భద్రపరుచుకోవాలి.

18) Submit బటన్ క్లిక్ చేసిన తర్వాత, అభ్యర్థులు తిరిగి లాగిన్ చేయడానికి / ఫారం ను సవరించడానికి అనుమతించబడదు.

19) అభ్యర్థులు, సర్టిఫికేట్ అప్లోడ్ చేసే సమయంలో ఎదుర్కొను సమస్యలకు ఈ క్రింది మొబైల్ నంబరకు కాల్ చేసి సమాధానం పొందగలరు.

మొబైల్ నెంబర్ :- 7799356661

గమనిక :- స్కాన్ చేసిన అన్ని ఒరిజినల్ సర్టిఫికెట్లను ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేసిన తరువాత, అటెస్టేషన్ ఫారం ఒరిజినల్, చెక్ లిస్ట్ ఒరిజినల్, ఐ విజన్ సర్టిఫికేట్ ఒరిజినల్ మరియు గెజిటెడ్ ఆఫీసర్ సిగ్నేచర్‌తో అన్ని సర్టిఫికెట్ల జిరాక్స్ కాపీలు ఒక సెట్‌ను క్రింద పేర్కొన్న చిరునామాలో టిఎస్‌పిఎస్‌సి కార్యాలయానికి కొరియర్ / స్పీడ్ పోస్ట్ చేయాలి. పోస్టల్ మెయిల్ పంపేటప్పుడు అభ్యర్థులు కవరుపై నోటిఫికేషన్ పేరు మరియు నోటిఫికేషన్ నంబర్ రాయాలి.

చిరునామా : తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్,
ప్రతిభా భవన్, M.J రోడ్,
నాంపల్లి, హైదరాబాద్ - 500001.